క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక



ఖానాపురం : మండలంలోని బుధరావుపేటలో శ్రీహనుమాన్ దేవాలయ వినాయక నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నారగాని సమ్మయ్య, ఉపాధ్యక్షుడిగా రమేశ్, ప్రధాన కార్యదర్శిగా పసునూరి వెంకన్న, సహాయ కార్యదర్శిగా సుధాకర్, కోశాధికారిగా ఉపేందర్, సభ్యులుగా వెలంశెట్టి ప్రసాద్, శ్రీను, భిక్షపతి, చిట్యాల దయాకర్, మధుకర్ రావు, సుధాకర్, మధుసూదన్ రావు, కుమార్, ముఖ్య సలహాదారులుగా మహాలక్ష్మి వెంకటనర్సయ్య, పిచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు, బిక్కి మురళి, నర్సయ్య ఎన్నికయ్యారు.

మున్నూరుకాపు గ్రామ కమిటీ..


సదానందం, అధ్యక్షుడు

నెక్కొండ : మండలంలోని అలంకానిపేట గ్రామ మున్నూరుకాపు సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు మాదాసు రవి తెలిపారు. గ్రామ అధ్యక్షుడిగా మాదాసు సదానందం, ఉపాధ్యక్షులుగా నీలం ఏలేందర్, మంగిశెట్టి కొమ్మాలు, ప్రధాన కార్యదర్శిగా మాసం వెంకటేశ్వర్లు, కోశాధికారిగా ఎడ్ల సురేందర్, కార్యదర్శులుగా మంగిశెట్టి అశోక్, గాజుల కర్ణాకర్, చీకటి సాంబయ్య, మైల సురేష్, లక్కాకుల రాజు, వలిశెట్టి శివకుమార్‌లు ఎన్నికయ్యారని పేర్కొన్నారు.

విద్యార్థులకు అవగాహన



గీసుకొండ : మండలంలోని జాతీయ ఆదర్శ గ్రామం గంగదేవిపల్లిలో సర్పంచ్ గోనె మల్లారెడ్డి అధ్యక్షతన సోమవారం బాలల సభ నిర్వహించారు. బాలల హక్కులు, వాటి ఉల్లంఘనకు చట్టంలో శిక్షలు, బేటీ బచావో.. బేటీ పడావో, బాల్య వివాహాలు, లింగ సమానత్వం తదితర అంశాలపై జిల్లా మహిళా సాధికారిత కేంద్రం కోఆర్డినేటర్ పావని, జెండర్ స్పెషలిస్టు రమాదేవి, సుజాత విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉపసర్పంచ్ గాదం శ్రీలత, పంచాయతీ కార్యదర్శి తపస్విని, విద్యార్థులు పాల్గొన్నారు.

పాలనలో బీఆర్ఎస్ విఫలం



వర్ధన్నపేట : రాష్ట్ర ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఎన్నో బాధలు పడుతున్నారని పాలనలో బీఆర్ఎస్ విఫలమైందని సీపీఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి రొయ్యల రాజు అన్నారు. సోమవారం వర్ధన్నపేటలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మండల అధ్యక్షుడు గోల్కొండ కుమార్ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి సీపీఐ ఎంఎల్ సైతం పోటీ చేయాలని జిల్లా కమిటీ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో రైతులు, కార్మికులు, మహిళలు, విద్యార్థులు, యువకులు బలపరిచి ఓటు వేయాలని కోరారు. తమ అభ్యర్థిని రాబోయే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో ప్రస్తుతం రాజకీయ అనిశ్చితి ఏర్పడిందన్నారు. బీఆర్ఎస్ కుటుంబ పాలనతో ప్రజలు విసుగెత్తి పోయారన్నారు. కేవలం వారి స్వార్థ రాజకీయాలతో ప్రజలను దోచుకుంటూ దాచుకుని ప్రజలను బిచ్చగాళ్లుగా చేసే పరిస్థితి వారుకు తెచ్చారని దుయ్యబట్టారు. ప్రజలకు ఆత్మాభిమానం ఉందని ఎన్నికల్లో స్వార్థపూరిత రాజకీయాలు చేసే వారికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ సమావేశంలో కడారి కిరణ్, సౌరవ్, మొగిళి, చంద్రయ్య, పాలకుర్తి నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బైక్ ఢీ.. వ్యక్తికి గాయాలు

వర్ధన్నపేట : మండలంలోని కట్ర్యాలకు చెందిన ముత్యాల సాంబయ్య అతని భార్యతో కలిసి బైక్‌పై రోడ్డు దాటుతున్న క్రమంలో ఇల్లంద నుంచి మరో బైక్ అతి వేగంగా వచ్చి సాంబయ్య బైక్‌ను ఢీ కొట్టింది. దీంతో ఆయన కాలుకు తీవ్ర గాయం కాగా అతని భార్య రాధకు సైతం గాయాలయ్యాయి. వీరిని వెంటనే హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు.

పేకాటస్థావరంపై దాడి

● ఆరుగురిపై కేసు నమోదు

నర్సంపేట రూరల్ : పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శీలం రవి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు. సోమవారం నర్సంపేట పట్టణంలోని సర్వాపురం గ్రామ శివారు సంతోషిమాత గుడి వద్ద పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించగా పేకముక్కలు, రూ. 1,200 నగదు లభ్యమైందని, వెంటనే వాటిని సీజ్ చేసి ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అన్నదానాలు, ప్రత్యేక పూజలు

జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయకుడికి సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఇందులో భాగంగా అన్నదానాలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని గణనాథుడి ఆశీస్సులతో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మొక్కుకున్నట్లు తెలిపారు. కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


నర్సంపేట: గణపతికి పూజ చేస్తున్న దొంతి మాధవరెడ్డి తదితరులు


ఖానాపురం: ధర్మారావుపేటలో..


సంగెం: లోహితలో..


చెన్నారావుపేటలో ముగ్గుల పోటీ..


రాయపర్తి: తిర్మలాయపల్లిలో అన్నదానం..


చెన్నారావుపేటలో..


ఖానాపురం: అన్నదానం చేస్తున్న ప్రకాశ్‌రావు

కార్యకర్తలను కాపాడుకుంటా..

● ఎమ్మెల్యే అరూరి రమేశ్

వర్ధన్నపేట : ప్రజలకు పార్టీకి వారధులుగా ఉండే కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. ఇల్లంద గ్రామానికి చెందిన సాతుపెల్లి ఉప్పస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా బీఆర్ఎస్ క్రియాశీల సభ్యత్వం ద్వారా మంజూరైన రూ.2 లక్షల బీమా చెక్కును సోమవారం ఉప్పస్వామి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటూ పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటూ ఆదర్శంగా ఉందన్నారు. బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, వాటి అమలు చేస్తున్న తీరు ఎంతో పారదర్శకంగా ఉందన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు ఎంతో కృషి చేస్తున్నారని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యం చేస్తున్నారని వారి సేవలు పార్టీ గుర్తిస్తుందన్నారు. కష్టపడి పని చేసిన కార్యకర్తలకు పార్టీ తగిన గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. బీమా చెక్కును ఉప్పస్వామి కుటుంబ సభ్యులకు


బీమా చెక్కు అందజేస్తున్న అరూరి రమేశ్

అందజేయగా వారు అరూరి రమేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, సర్పంచ్ సుంకరి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని కమలాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్, ఇతర పార్టీల కార్యకర్తలు, నల్లబెల్లి మండలం అర్శనపల్లి, రంగాపురం గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు సోమవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

షాడోలను తరిమికొట్టే వరకు విశ్రమించను

● మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి

సంగెం : తెలంగాణ ప్రజల ఉసురు పోసుకున్న సమైక్య వాదుల షాడోలను తరిమి కొట్టేవరకు విశ్రమించబోనని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి ఉద్ఘాటించారు. మండలంలోని గవిచర్ల రామలింగేశ్వరాలయంలో సోమవారం ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు, బీజేపీ సీనియర్ నాయకుడు డాక్టర్ కాళీప్రసాద్‌రావుతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి మహాజన సంపర్క్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలను అందించి బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలానికి చెందిన లబ్ధిదారులకు ఏ సంక్షేమ పథకం కావాలన్నా షాడోకే చెప్పాలని, షాడో చెప్పినట్లుగా ఎమ్మెల్యే నడుచుకుంటున్నాడని విమర్శించారు. అతను చెప్పినట్లు వినని వారిని రాజకీయంగా ఎదగకుండా తొక్కి వేస్తున్నాడన్నారు. ఎమ్మెల్యేకు తెలియకుండా ఎన్నో పైరవీలు చేస్తున్నట్లుగా ప్రజలందరు చెప్పుకుంటున్నారన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న భిక్షపతి

ఇలాంటివారి ఆటకట్టించడానికే మళ్లీ పోరుబాట పట్టానన్నారు. బీసీ బిడ్డ డాక్టర్ కాళీప్రసాద్ రావును గెలిపించాలని కోరారు. డాక్టర్ కాళీప్రసాద్ రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. పరకాలలో అరాచక శక్తులు రాజ్యమేలుతున్నారని వాటిని అంతమొందించడానికి యువకులు, ప్రజలందరు ఏకమై బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు బుట్టి కుమారస్వామి, నాయకులు శేషాద్రి, తక్కలపెట్టి వెంకటేశ్వరావు, రహమతుల్లా, సతీష్, చేరాలు, కృష్ణ, చంద్రమౌళి, గూడ ఉమేందర్, నరసింహచారి పాల్గొన్నారు.

వినాయక నిమజ్జన స్థల పరిశీలన


వర్ధన్నపేట : వినాయక నిమజ్జన స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు


నెక్కొండ: ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీఐ, సర్పంచ్

వర్ధన్నపేట : వర్ధన్నపేటలోని పలు వార్డులు, కాలనీల్లో నెలకొల్పిన వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం సోమవారం వర్ధన్నపేట కోనారెడ్డి చెరువు వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు స్థల పరిశీలన చేశారు. కాగా ఏసీపీ రఘుచందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ, కమిషనర్ జోనా, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి కోనారెడ్డి చెరువులో బుధవారం జరిగే నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంలో వార్డు కౌన్సిలర్లు తోటకూరి రాజమణి, కొండేటి అనిత, నాయకులు తుమ్మల యాకయ్య, ఆంగోత్ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

నెక్కొండ : వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించుకోవాలని నెక్కొండ సీఐ హథీరాం నాయక్ అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో నిమజ్జనం చేసే ఊరు చెరువులు, కుంటలను సోమవారం ఆయన పరిశీలించారు. నెక్కొండ ఊర చెరువు వద్ద నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించి ఆయన మాట్లాడారు. నిమజ్జన ప్రదేశాల వద్ద తగు ఏర్పాట్లు చేయాలని గ్రామ సర్పంచ్‌లకు ఆయన సూచించారు. ఊరేగింపు సందర్భంగా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా, చెరువులు, వాగులు, కుంటల్లో నిమజ్జనం చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అతిగా ప్రవర్తిస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సొంటిరెడ్డి యమునారెడ్డి, ఉప సర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, ఈఓ సదానందం, తదితరులు పాల్గొన్నారు.

దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి

రాయపర్తి : పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను బీజేపీ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దీన్‌దయాళ్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

సంగెం : దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆశయ సాధనకు కృషి చేయాలని నెహ్రూ యువకేంద్రం వలంటీర్ చింతల్ అన్వేష్ పిలుపునిచ్చారు. సోమవారం దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని మండలంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వికాస్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు వెల్దండ సురేష్, వార్డెన్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

వెల్లివిరిసిన మతసామరస్యం

● గణపతికి జమాలుద్దీన్ పూజ

దుగ్గొండి : మండలంలోని మహ్మదాపురం గ్రామానికి చెందిన మహ్మద్ జమాలుద్దీన్ చిన్న చిన్న కాంట్రాక్ట్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇదే క్రమంలో గిర్నిబావిలో సహారా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో సోమవారం ఆయన పాల్గొన్నారు. కులమతాలకు అతీతంగా హిందూ సంప్రదాయం ప్రకారం వినాయకుడికి పూజ చేశారు. అనంతరం యూత్ సభ్యులు జమాలుద్దీన్‌ను అభినందించి శాలువా, పూలమాలతో సత్కరించారు.

రైతులకు రుణాలు అందజేస్తాం

చెన్నారావుపేట : రైతులు అధైర్యపడొద్దని వారం రోజుల్లో రుణాల పంపిణీ కార్యక్రమం చేపడుతామని సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలోని రైతు సహకార సంఘంలో 66వ వార్షిక మహాసభ సోమవారం నిర్వహించారు. సొసైటీ డైరెక్టర్ గూళ్ల కవిత భర్త అశోక్ కుమార్ మృతికి సంతాపంగా మౌనం పాటించి నివాళులర్పించారు. సీఈఓ చిట్టె రవి సంఘం నివేదికను చదివారు. అనంతరం ఈగ సత్యనారాయణ, మంచాల సదయ్య, పత్తి అనంత రెడ్డి, గరికపాటి హనుమంతరావులు మాట్లాడారు. వార్షిక నివేదికను 21 రోజుల ముందు సభ్యులకు అందించాలని, అవకతవకలు ఉన్నట్లయితే సభలో చర్చించడానికి వీలుంటుందన్నారు. దీర్ఘ కాలిక రుణాలు పొందిన వారి నుంచి డబ్బులు వసూలు


మాట్లాడుతున్న చైర్మన్ సత్యనారాయణరెడ్డి

చేయాలన్నారు. బకాయిలు ఉన్నవారి పేర్లతో ఫ్లెక్సీ ఏర్పాటు చేసి సంఘం ఎదుట పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ సభలో సహకార శాఖ నోడల్ ఆఫీసర్ కీరు నాయక్, కేసీటీసీ లెక్చరర్ రాజయ్య, ఎస్‌బీఐ మేనేజర్ మోహన్‌నాయక్, జెడ్పీటీసీ పత్తినాయక్, వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, ఎంపీ గఫ్ఫార్, సర్పంచ్‌లు, సిబ్బంది, రైతులు ఉన్నారు.

ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని లక్నెపల్లి శివారు బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్ సైన్సెస్ కళాశాలలో ప్రపంచ ఫార్మాసిస్టుల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వ్యాసరచన, క్విజ్, రంగోలి పోటీలను నిర్వహించారు. అదే విధంగా బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్ సైన్సెస్‌లో 3వ జాతీయ ఫార్మాకోవిజిలెన్స్ వారోత్సవాలు నిర్వహించారు. బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎ. రాజేంద్రప్రసాద్‌రెడ్డి, కళాశాల సెక్రటరీ డాక్టర్ రాజేశ్వర్, ప్రిన్సిపాల్ శ్యాంసుందర్, నగేష్, సతీష్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

జయముఖి ఫార్మసి కళాశాల ఆధ్వర్యంలో..

నర్సంపేట మండలంలోని జయముఖి ఫార్మసి కళాశాల ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ ఫార్మసిస్ట్ డేను ఘనంగా నిర్వహించారు. అనంతరం నర్సంపేటలోని వరంగల్ రోడ్డు నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని టౌన్ ఎస్సై శీలం రవి, ప్రభుత్వ ఆస్పత్రి ఫార్మసీ హెడ్ పసునూరి సుధాకర్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్సై రవి

సంక్షిప్త సమాచారం

పోషణ అభియాన్

చెన్నారావుపేట : మండలంలోని లింగాపురం అంగన్‌వాడీ సెంటర్‌లో సోమవారం పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ తప్పెట రమేశ్, డాక్టర్ దయాకుమారి, పంచాయతీ కార్యదర్శి శ్వేత, హెచ్ఎం జయశ్రీ, రవీందర్, ఏఎన్ఎం శ్వేత, అంగన్‌వాడీ టీచర్లు ఊర్మిళ, హేమలత, ఆశ వర్కర్లు సంధ్య, అరుణ, శారద, తేజ, మహిళలు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల సందర్శన

సంగెం : మండలంలోని పలు గ్రామాల్లో గల పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ జి.రాజ్‌కుమార్ సోమవారం సందర్శించారు. మండలంలోని వంజరపల్లి, పల్లారుగూడ, మొండ్రాయి, నార్లవాయి, నల్లబెల్లి, చింతలపల్లి, కృష్ణానగర్, సంగెం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించి వసతులను పరిశీలించారు.

అభినందన



దుగ్గొండి : మండలంలోని గిర్నిబావి జ్యోతిబా పూలే గురుకుల విద్యార్థులు ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలో ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచారని ప్రిన్సిపాల్ కురోజు దేవేందర్ సోమవారం తెలిపారు. ఈమేరకు విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

జోన్ క్రీడల ఎంపికలో పాల్గొనాలి

రాయపర్తి : ఈనెల 30న వర్ధన్నపేటలో నిర్వహించే ఎస్‌జీఎఫ్ వర్ధన్నపేట జోన్ క్రీడల ఎంపికలో పాల్గొనాలని ఎంఈఓ నోముల రంగయ్య తెలిపారు. సోమవారం ఎంఈఓ పీఈటీలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. అండర్–17, అండర్–14 విభాగంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన బాలబాలికలకు వాలీబాల్, ఖోఖో క్రీడల ఎంపిక నిర్వహించనున్నట్లు తెలిపారు.

పరామర్శ

రాయపర్తి : మండలంలోని శివరామపురం గ్రామానికి చెందిన మడిపెల్లి వెంకటయ్య సోమవారం అనారోగ్యంతో మృతిచెందగా బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జ్ గుడిపూడి గోపాల్‌రావు నివాళులర్పించారు.

పనులు ప్రారంభం



నెక్కొండ : మండలంలోని అలంకానిపేటలో గృహలక్ష్మి పథకంలో భాగంగా మంజూరైన ఇంటి నిర్మాణ పనులను సోమవారం సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి ప్రారంభించారు. గుంటుక సోమయ్య, శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

ఉప సర్పంచ్‌గా నందానాయక్

చెన్నారావుపేట : మండలంలోని పదహారుచింతల్ తండా గ్రామ ఉప సర్పంచ్‌గా గుగులోత్ నందానాయక్‌ను నియమించినట్లు ఎంపీఓ శ్రీధర్ రాజు, కార్యదర్శి రాజ్‌కుమార్ సోమవారం తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ శారద, వార్డు సభ్యులు బానోత్ విజయ, బానోత్ శ్రీను, గుగులోత్ రంగమ్మ, జర్పుల బద్దీ, కోఆప్షన్ సభ్యులు బానోత్ లక్ష్మణ్, జేత్య ఉన్నారు.

ఈ–కేవైసీ తప్పనిసరి

రాయపర్తి : రేషన్ కార్డు లబ్ధిదారులు ఈ–కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని డీలర్ పరకాల నాగరాజు తెలిపారు. అధికారుల ఆదేశాల మేరకు రేషన్ దుకాణంలో ఈ–కేవైసీ చేస్తున్నట్లు వృద్ధులు, దివ్యాంగులు రాలేని పరిస్థితి ఉండడంతో తానే అక్కడికి వెళ్లి ఈ–కేవైసీ పూర్తి చేస్తున్నానని అన్నారు.

అధిక వడ్డీకి ఆశపడి మోసపోవద్దు

దుగ్గొండి : ప్రజలు తాము సంపాదించిన డబ్బును అధిక వడ్డీలకు ఆశపడి ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చి మోసపోవద్దు.. బ్యాంక్‌లో డిపాజిట్ చేసుకుని భద్రత పొందాలని ఏపీజీవీబీ మేనేజర్ కనకాల వేణుధనుంజయ అన్నారు. మండలంలోని పీజీతండాలో సోమవారం ఆర్థిక అక్షరాస్యత సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో లీడ్‌బ్యాంక్ ప్రతినిధులు మౌనిక, శ్రీకాంత్, వీఓఏ ఉమాదేవి పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

చెన్నారావుపేట : మండలంలోని పాపయ్యపేట హైస్కూల్ హెచ్ఎంగా ప్రభాకర్‌రావు, ఉప్పరపల్లి హైస్కూల్ హెచ్ఎంగా టి.జయ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం వారిని సన్మానించారు. ఈ కార్యక్రమాలలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవయవదానం.. ప్రాణదానం

చెన్నారావుపేట : అవయవ దానం ప్రాణదానంతో సమానమని డాక్టర్ సరోజ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా సిబ్బంది, ఆశ కార్యకర్తలుకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అవయవదానం చేస్తామని ప్రతిజ్ఞ చేయించి పేర్లు నమోదు చేయించుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మొదట సిబ్బంది తమ పేర్లు నమోదు చేయించుకోవాలని తర్వాత ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

28న గుర్రం జాషువా జయంతి



నర్సంపేట : నర్సంపేటలోని పాకాల సెంటర్ వద్ద ఈనెల 28న గుర్రం జాషువా జయంతిని నిర్వహించనున్నట్లు జేఏసీ కన్వీనర్ డాక్టర్ గద్ద వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో జేఏసీ కో కన్వీనర్ కల్లెపల్లి ప్రణయ్‌దీప్ అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. గుర్రం జాషువా జయంతి వేడుకలకు విద్యార్థి, ప్రజా సంఘాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జేఏసీ కో కన్వీనర్‌లు గుంటి వీరప్రకాశ్, తడుగుల విజయ్, జేఏసీ సలహాదారులు బోయిని నారాయణ, జన్ను సాంబయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో 'మేరి మిట్టి.. మేరా దేశ్'



గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ మొగిలిచర్లలో మేరి మిట్టి.. మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయంలో సోమవారం అమృత కలశానికి పూజలు చేసి పవిత్రమైన మట్టిని సేకరించారు. మాజీ సర్పంచ్ దివంగత ముక్కెర వరదరాజులు, దివంగత పురోహితుడు దేవుళ్ల సత్యనారాయణ శర్మల సేవలు, త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారి విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పండిట్ దీన్‌దయాళ్ జయంతి సందర్భంగా మొక్కలను నాటారు. బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు గట్టికొప్పుల రాంబాబు, చందుపట్ల రాజిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు బిల్లా రమేశ్, పరకాల అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్, కార్యక్రమ ఇన్‌చార్జ్ రాజేశ్, జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్, ఆడెపు రమేశ్, కామగోని రఘుపతి, లెంకలపెల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.